క్లుప్తంగా

నేత్రదానం


కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణం క్రాంతినగర్‌కు చెందిన వృద్ధురాలు బొమ్మగోని భద్రమ్మ సోమవారం మృతిచెందింది. కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించి లయన్స్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్లగొండకు సమాచారం ఇచ్చారు. ఆర్థోపెడిక్ డాక్టర్ హరినాథ్ నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు శ్రీనివాస్, మల్లీశ్వరీ, వనజ, పద్మజ, రాఘవేంద్ర, దయాకర్, సాయి ప్రణజ, రేవంత్, సాత్విక్, శివ నారాయణి, సాయి నందన్, ప్రసన్నలక్ష్మి, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత


నిత్యావసర సరుకులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాసులు

మునుగోడు: సంక్రాంతి పండుగ సందర్భంగా దాదాపు 25 మంది గ్రామ పంచాయతీ కార్మికులకు మునుగోడు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముచ్చపోతుల శ్రీనివాస్ నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, బీజేపీ నాయకుడు నీరుడు రాజారాం, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు యడవల్లి సురేష్ కుమార్, యసరాని శ్రీను, రేవెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న రవీందర్‌గౌడ్

చిట్యాల: మండలంలోని తాళ్లవెల్లెంల గ్రామంలో పలువురు వృద్ధులకు సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చికిలమెట్ల సైదులు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ ఉద్యోగులు

కట్టంగూర్ : మండల కేంద్రానికి చెందిన గుండగోని పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా కట్టంగూర్‌కు చెందిన గౌడ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి గౌడ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో యర్కల సత్యనారాయణ, ఐతగోని రాములు, చెనగోని శ్రీనివాస్, పోలగోని రవికుమార్, ఐతగోని సైదులు, పోగుల నాగేష్ పాల్గొన్నారు.

ఊరూరా భోగి పండుగ సందడి

భోగి పండుగను సోమవారం నల్లగొండ పట్టణంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలను పేర్చారు. తెల్లవారుజామున భోగి మంటలు వేశారు.

– సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : డాక్టర్స్ కాలనీలో భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నల్లగొండ : వీటీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నివాసం వద్ద..


నకిరేకల్ : చందుపట్లలో..


నల్లగొండ : గాంధీనగర్‌లో గంగిరెద్దుకు చీరలు బహూకరిస్తున్న మహిళలు


కట్టంగూర్ : హరిదాసుకు బియ్యం దానం చేస్తున్న మహిళ


చిట్యాల: పెద్దకాపర్తిలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు


రామగిరి(నల్లగొండ): శివరాం నగర్‌లో ..


శాలిగౌరారం : గంగిరెద్దు కాళ్లకు మొక్కుతున్న యువతి


నల్లగొండ: ధాత్రినగర్‌లో ..


మునుగోడు: కొంపల్లిలో..



నల్లగొండ పట్టణంలో చిన్నారులకు పతంగులు అందజేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు


నల్లగొండ: భోగి పండ్లు పోస్తున్న పెద్దలు

క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను చండూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య అధ్యక్షతన ఆ సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, పున్న ధర్మేంద్ర, కోడి గిరిబాబు, కలిమి కొండ జనార్దన్, మున్సిపల్ కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధికశ్రీనివాస్, గంజి శ్రీనివాసులు, కర్నాటి మార్కండేయ, చెరిపెల్లి అంజయ్య, చిట్టిపోలు వెంకటేశం, జూలూరు శ్రీనివాసులు, గంజి యాదగిరి, రావిరాల నగేష్, తిరందా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గోపగోని యాదయ్యకు మంజూరైన రూ.18 వేలు, నూతి వెంకటేశంకు మంజూరైన రూ.24 వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సోమవారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నర్సింహ, ఓర్సు శ్రీను, యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత

శాలిగౌరారం: రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాధారంకలాన్ గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాస్‌కు అతడితో కలిసి 2007–08 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన స్నేహితులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వేముల గోపీనాథ్, తీగల గోవర్ధన్, జేరిపోతుల నరేశ్, నోముల మధు, కట్లకుంట్ల రవి, గద్దగూటి మహేశ్, బొడ్డు పరమేశ్, మెట్టు దామోదర్, దాసరి వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఆనందనగర్ కాలనీలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్య రఘునందనాచార్యులు, భరతాచార్యులు వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. స్వామి వారికి పాల్వాయి జ్యోతి-హరివర్ధన్ రెడ్డి దంపతులు పుస్తెమెట్టెలు, వస్త్రాలు సమర్పించారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ మారం గోపాల్ రెడ్డి, కార్యదర్శి యాద వాసుదేవ్, సభ్యులు మేరెడ్డి యాదగిరిరెడ్డి, తండు పిచ్చయ్య గౌడ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని పాలెం గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో సోమవారం శ్రీ గోదాదేవి రంగనాయకస్వామివారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. మార్కెట్ చైర్పర్సన్ గుత్త మంజుల, పూజార్ల శంభయ్య, ఆలయ ధర్మకర్త గండం రాజు కిషన్‌రావు, కళ్యాణ్‌కుమార్, ఏళ్ల కవిత విజయ్‌కుమార్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన కల్యాణంలో దైద రవీందర్ పాల్గొన్నారు.

చందుపట్లలో..

నకిరేకల్ మండలంలోని చందుపట్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం గోదారంగనాథస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేడుకల్లో ఆలయాల చైర్మన్లు మేడవరపు కిషన్‌రావు, మంగినేపల్లి వెంకటయ్య, రాధాకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, మేడవరపు అశోక్‌రావు, మాజీ ఎంపీటీసీలు ఇమడపాక లక్ష్మీవెంకన్న, పుట్ట సరితసత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు నర్సింగ్ వెంకటేశం, కొమ్ము వెంకటేశం, నాయకులు మల్గిరెడ్డి రంగారెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పు సత్తయ్య, గంగుల వీరయ్య, చందర్‌రావు, టి.సైదులు, గోశిక చంద్రమౌళి, అప్పం వెంకన్న పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో సోమవారం ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి తిరు కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి వేద మంత్రాలతో కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు పాండురంగాచార్యులు, అర్చకులు కారంపూడి ప్రశాంతాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా భక్తులు లక్ష్మీ పూజ నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, మంగళసూత్రం, వెండి గాయత్రిని దుబ్బాక అనిల్‌రెడ్డి-వాసన్య అందజేశారు. ఆలయంలో అర్చకుల వసతి గృహ నిర్మాణానికి రూ.50 వేలను దుబ్బాక నర్సింహారెడ్డి-విద్యుల్లత, అదేవిధంగా ముషం వేణుమాధవ్- నిర్మల, పుట్టపర్తిని భిక్షపతి-ప్రమీల, ఇమ్మడి కృష్ణమూర్తి-లక్ష్మమ్మ, కర్నాటి సోమశేఖర్-జయలక్ష్మీ దంపతులు రూ.25వేల చొప్పున అందజేశారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు భీష్మాచార్యులు, శ్రీనివాసశర్మ, నర్సింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారికి కల్యాణ పట్టు వస్త్రాలను, తలంబ్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్రా వినోద మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని గోపలాయపల్లి గ్రామ సమీపాన గల శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో, మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కల్యాణాన్ని అర్చకులు కృష్ణమాచార్యుల బృందం ఆధ్వర్యంలో వేద మంత్రాలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. గోపలాయపల్లి ఆలయ అనువంశిక చైర్మన్ కోమట్టిరెడ్డి మోహన్ రెడ్డి, రాజేశ్వరిదేవి, నార్కట్‌పల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దోసపాటి ప్రసాద్, విష్ణుమూర్తి, ఐతరాజు రమేష్, రమేష్, రామలింగయ్య, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, భారత్, భద్రాచలం, యాదయ్య, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి-రంగమన్నార్ దేవతామూర్తుల కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. ఆలయ వంశపారంపర్య పూజారులు శేషబట్టర్ రత్నమాచార్యులు, నర్సింహాచార్యులు, జగన్మోహనాచార్యుల నేతృత్వంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో శ్రీమన్నారాయణ దీక్షాపరులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గోదాదేవి విగ్రహ దాత చామల వెంకటరమణారెడ్డి-వాణి దంపతులు, చామల సురేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జమ్ము రమేశ్ పాల్గొన్నారు.


రామగిరి(నల్లగొండ): ఆనందనగర్ కాలనీలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


శాలిగౌరారం : శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


చిట్యాల: నేరడలో..


నార్కట్‌పల్లిలో..


నకిరేకల్ : పాలెం గ్రామంలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం


నకిరేకల్ : చందుపట్లలో..

అలరించిన ముగ్గుల పోటీలు

నల్లగొండ టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కతాల్‌గూడెం కమ్యూనిటీ హాల్ వద్ద సోమవారం మామిళ్లగూడెం మాజీ సర్పంచ్ పనస కాశమ్మ-సత్తయ్య జ్ఞాపకార్థం సీపీఎం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. పనస చంద్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు హాశం, సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఎండీ సలీం, తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, భూతం అరుణకుమారి పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని 35వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్ట వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కర్నాటి మత్స్యగిరి, పున్న రమేష్, గుర్రం వెంకటేశ్వర్లు, భద్రయ్య, యోగానందం, శివ, భిక్షమయ్య, జయప్రకాష్, సురేష్, మహేష్, ఉపేందర్, నరేష్, వి, పాండు పాల్గొన్నారు.

చిట్యాల: సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం యువతులకు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సీపీఎం పట్టణ కార్యదర్శి బొబ్బల సుధాకర్‌రెడ్డి, జిట్ట స్వామి, మహిళా సంఘం అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, మేడి సుగుణమ్మ, కడకంచి అండాలు, ఐతరాజు యాదయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు వడ్డెగాని మహేష్, జిట్ట రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, దినేష్ పాల్గొన్నారు.

కేతేపల్లి: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని భీమారం, కొప్పోలు గ్రామాల్లో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవరెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భీమారం, కొప్పోలు గ్రామాల మాజీ సర్పంచులు బడుగుల కవితనరేందర్‌యాదవ్, కె.వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి షేక్ సయ్యద్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలకేంద్రంలో సోమవారం నకిరేకల్‌కు చెందిన ఎస్ఎల్ఎన్‌స్వామి వస్త్రాలయం నేతృత్వంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల లయన్స్‌క్లబ్ గవర్నర్-2 కేవీ ప్రసాద్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్ఎల్ఎన్‌స్వామి వస్త్రాలయం యజమాని గట్టు శ్యామ్‌సుందర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ, ప్రతినిధులు సతీస్, ఎర్ర శంభు లింగారెడ్డి, యంగలి రామకృష్ణ, బుడిగె శ్రీనివాసులు, మారోజు వెంకటాచారి, వల్లకొండ భిక్షం, దునుక వెంకన్న, దామెర్ల శ్రీనివాస్, గుండ్ల రామ్మూర్తి, గుజిలాల్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని 13వ వార్డులో మట్టిపల్లి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాధారపు భిక్షపతి, మట్టిపల్లి శ్రీను, దోసపాటి ప్రసాద్, ప్రజ్ఞాపురం రాములు, వెంకట్‌రెడ్డి, వెంకన్న, తదితరులు ఉన్నారు.


రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని 35 వ వార్డులో బహుమతి అందుకుంటున్న మహిళ


నల్లగొండ మున్సిపాలిటీ పరిధి ఆర్జాలబావిలో..


నార్కట్‌పల్లి : ముగ్గు వేస్తున్న యువతి

కమలాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం


తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలో గల శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు, కారంపుడి రాకేష్ చార్యులు, అర్చకులు హరికుప్పల విష్ణు, శ్రీనివాసాచార్యులు, అరుణ్‌చార్యులు బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. గ్రామానికి చెందిన పజ్జూరి వెంకట్ రెడ్డి, కుందూరు నర్సిరెడ్డి, సిరిగిరెడ్డి వెంకట్‌రెడ్డి, పిల్లి జాని, కన్నెబోయిన స్వామి, ఉడతల చిన్న వెంకన్న, గోగు నర్సిరెడ్డి, ఉడతల రోశయ్య, ముకముల నర్సయ్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదాన సత్రం ఏర్పాటుకు మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన వర్రె పుల్లయ్య రూ.3 లక్షల విరాళం అందజేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేడుకల్లో పాల్గొన్ని కల్యాణం తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, పుల్లెంల అచ్చాలు, మాజీ సర్పంచ్‌లు సిద్దగోని స్వామి, కర్నాటి ఉపేందర్, నిమ్మనగోటి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది


కట్టంగూర్ : పందెనపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


మునుగోడు : క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ రవి

కట్టంగూర్ : క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం మండలంలోని మునుకుంట్ల గ్రామంలో కబడ్డీ పోటీలు. పందెనపల్లి గ్రామంలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పందెనపల్లి గ్రామంలో మల్లన్న స్వామి బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, గడుసు శంకర్‌రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, కుంభం అనిల్‌రెడ్డి, ముక్కాముల శేఖర్, మిట్టపల్లి శివశంకర్, గుడుసు సుధీర్‌రెడ్డి ఉన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

మునుగోడు: యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని మునుగోడు ఎస్ఐ ఈ.రవి అన్నారు. మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడాపోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, పగిళ్ల మధు, వరికుప్పల ముత్యాలు, నారబోయిన నర్సింహ, బొందు ముత్యాలు, కట్ట మారయ్య, వెంకన్న, ప్రేమ్‌సాగర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల పరిధిలోని తేరట్‌పల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు లెనిన్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మాజీ ఎంపీటీసీ గౌరిగె సత్తయ్య, సింగిల్ విండో డైరెక్టర్ అచ్చిన శ్రీను, కట్ట శ్రీను పబ్బు మారయ్య వల్లూరు శ్రీశైలం పగిళ్ల శ్రీశైలం గిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

భోగ భాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి

● మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



భానుపురి (సూర్యాపేట): భోగ భాగ్యాలతో రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు. రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీక అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని చెప్పడానికి భారతదేశంలోనే తెలంగాణ రైతాంగం 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దం పడుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్‌ల నిర్మాణాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు. రూ.5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు నెలకొల్పుతున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏకకాలంలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



చెక్కు అందజేస్తున్న దాత తుత్కు శ్రీనివాసరావు, ప్రీతి దంపతులు

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్‌లో గల సీతారామాంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కోసం స్థానికులైన తూత్కు శ్రీనివాసరావు, ప్రీతి దంపతులు రూ.1,11,111 విరాళం ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత చేతుల మీదుగా ఆలయ అర్చకుడు పారునంది సూరిబాబుశర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు పోలినేని ఆనందమ్మ, స్వామిరాయుడు, కె. నర్సిరెడ్డి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం వాసి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



చెంచులకు దుప్పట్లు అందజేస్తున్న నేపాల్ దేశ మంత్రి ముద్వి, రమేశ్‌చందర్‌రెడ్డి

శాలిగౌరారం: మండల పరిధిలోని తిరుమలరాయునిగూడెం గ్రామానికి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన్ అధ్యక్షుడు చాడ రమేశ్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శ్రీశైలంలో చెంచు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నేపాల్ దేశ మంత్రి అనితాసాహు ముద్వి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సంక్రాంతి సంబరాలు నిర్వహించి నాగరికతకు దూరంగా ఉన్న చెంచులను గౌరవించడం అభినందనీయమన్నారు. చెంచులకు విల్లంబుల(బాణాలు) పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం చెంచు మహిళలకు చీర–సారెతో పాటు బెడ్‌షీట్లు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు అందజేసి సహపంక్తి భోజనం చేశారు.

అభివృద్ధి పేరిట దోపిడీ

- చేయని పనులకు నిధులు డ్రా
- కొద్దిరోజుల్లో ముగియనున్న మున్సిపల్ పాలకవర్గం



మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం

మిర్యాలగూడ: రాష్ట్రంలోనే గ్రేడ్–1 మున్సిపాలిటీగా ఉన్న మిర్యాలగూడ మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ప్రచారం నడుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీకి సంబంధించిన కీలక ప్రజాప్రతినిధి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను పక్కదారి పట్టించి తమ ఖాతాల్లో వేసుకున్నట్లు విస్తృత ప్రచారం నడుస్తోంది. గతంలో మున్సిపల్ కమిషనర్ లేని సమయంలో నాలుగు నెలల పాటు ఓ ఉన్నతాధికారికి ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు ఇచ్చారు. ఆ సమయంలో మున్సిపల్ పాలకవర్గం ఆమోదం లేకుండానే పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీ, ఇతర అభివృద్ధి పనులు చేయకుండానే సుమారు రూ.21కోట్లను స్వాహా చేసినట్లు తెలుస్తోంది. దీంతో పాటు విద్యుత్, శానిటేషన్, వెంచర్ల అనుమతి కోసం పెద్దఎత్తున అవినీతి జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అనుమతి లేని భవనాలకు సంబంధించి కూడా అవినీతి జరిగినట్లు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది.

విచారణ జరిగేనా..?

రాష్ట్రంలో ప్రభుత్వం మారడం, స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో గతంలో కీలకంగా పనిచేసిన ప్రజాప్రతినిధి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియనుండడంతో ఈ అవినీతిపై విచారణ జరిపి నిజాలు వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

నా దృష్టికి రాలేదు

మిర్యాలగూడ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్‌ను ఫోన్‌లో వివరణ కోరగా.. ఈ విషయం తన దృష్టికి రాలేదని పేర్కొన్నారు. అప్పట్లో ఇన్‌చార్జి కమిషనర్‌గా ఉన్న ఆమెనే అడగండంటూ సలహా ఇచ్చారు.

స్వర్ణగిరి క్షేత్రంలో స్పీకర్ పూజలు



పూజలు చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

భువనగిరి: పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రాన్ని సోమవారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఉత్తర ద్వారం ద్వారా వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపికృష్ణ ఆయనకు స్వాగతం పలికారు. స్పీకర్‌ను సన్మానించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

ఇకనైనా కదులుతారా..!

- ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే
- అడుగు ఆక్రమణకు గురైనా చర్యలుంటాయన్న కలెక్టర్
- కోదాడలో వందల ఎకరాలు అన్యాక్రాంతం
- లావుణి పట్టాలతో సమర్పించారు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు



సర్వే నంబర్ 39ని సర్వే చేస్తున్న అధికారులు (ఫైల్)

కోదాడ: 'ప్రభుత్వ భూములు ఒక ఇంచు ఆక్రమణకు గురైనా సహించేది లేదు. ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే. ఈ విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని భూములను రక్షించాలి. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు' ఇది ఈ నెల 3వ తేదీన సూర్యాపేటలో జరిగిన సమావేశంలో రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ చేసిన హెచ్చరిక. కానీ కోదాడ రెవెన్యూ డివిజన్‌లో మాత్రం కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇదేమిటంటే వారు కోర్టుకు పోయారని సమాధానం ఇవ్వడం పరిపాటిగా మారింది. ప్రభుత్వ భూమిని అక్రమించుకోవడం నేరం.. నేరం చేసినవాళ్లు న్యాయం కోసం కోర్టుకు ఏలా వెళ్తారన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. తాజాగా కలెక్టర్ ఆదేశాలతో నైనా కోదాడ డివిజన్‌లో ఉన్న రెవెన్యూఅధికారులు ప్రభుత్వ భూములను రక్షించడానికి ముందుకు వస్తారో లేదో చూడాలి.

కోట్ల విలువైన భూములను ఆక్రమించారు..

కోదాడ పరిసర ప్రాంతాలలో కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించారు. దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడం, అధికారులు పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పడం ఆ తర్వాత తెర వెనుక మంత్రాంగం నడిపి వ్యవహారాన్ని అటకెక్కించడం షరా మాములుగా మారిపోయింది. కొంత మంది రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కై కోర్టుకు వెళ్లమని చెప్పడం, కోర్టు అధికారులను వివరణ అడగడం.. సంవత్సరాలైన అధికారులు బదులు ఇవ్వకపోవడంతో సదరు భూమిపై ఆక్రమణదారులకు అనుకూలంగా తీర్పులు రావడం పరిపాటిగా మారింది. కోదాడ పట్టణ సమీపంలో తమ్మర రెవెన్యూలో సర్వే నంబర్ 39లో 42 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో 14 ఎకరాలను పేదలకు అసైన్ చేయగా అక్కడ ఇంకా 28 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి ఆక్రమణ గురైందని కొందరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో అక్టోబర్ 2023న అప్పటి జిల్లా కలెక్టర్ పూర్తి సర్వేకు ఆదేశించారు. సర్వే చేసిన అధికారులు రిపోర్టు కూడా ఇచ్చారు. కాని ఆ తర్వాత ఎందుకోకాని దాన్ని అటకెక్కించారు. దీని విలువ ప్రస్తుతం రు. 50 కోట్ల పైమాటే. ఇక విజయవాడ–హైదరాబాద్ బైపాస్ రోడ్డుకు సమీపంలో ఉన్న సర్వే నంబర్ 635లో 31 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో 7 ఎకరాలను అసైన్ చేయగా 24 ఎకరాల భూమి ఉండాలి. కాని ఇక్కడ గజం భూమి లేకుండా ఆక్రమణకు గురైంది. కొందరు రెవెన్యూ అధికారులు లావుణి పట్టాల పేరుతో ప్రభుత్వ భూమి రాసిచ్చినట్లు ఆరోపణలున్నాయి.

కంచె వేసినా కాపాడలేకపోతున్నారు..

కొమరబండ వై జంక్షన్ వద్ద సర్వే నంబర్ 48/3ఏ/1, 48/3బి/1లో ప్రభుత్వానికి చెందిన 1.08 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అనేక సంవత్సరాలుగా అది పాడుపడి ఉంది. గత సంవత్సరం దీన్ని కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నించగా స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు దాన్ని చుట్టూ ఫెన్సింగ్ వేసి అది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు. కాని కొందరు ఆ బోర్డును తొలగించి ఫెన్సింగ్‌ను పాక్షికంగా ధ్వంసం చేశారు. ఐనప్పటికి అధికారులు దాని గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇదే సమయంలో కొందరు అది తమ భూమి అని కోర్టుకు వెళ్లినట్లు సమాచారం. దీనికి కౌంటర్ దాఖలు చేసారో.. లేదో కూడా తెలియని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు అంటున్నారు.

క్ర.సం.	సర్వే నంబర్	ప్రభుత్వభూమి	అసైన్ చేసింది	ఆక్రమణ	విలువ
1.	39	42 ఎకరాలు	14 ఎకరాలు	28 ఎకరాలు	రూ.50 కోట్లు
2.	635	31 ఎకరాలు	7 ఎకరాలు	24 ఎకరాలు	రూ.50 కోట్లు
3.	48/3ఏ/1 48/3బి/1	1.08 ఎకరాలు	నిల్	1.08 ఎకరాలు	రూ.2కోట్లు

పదిసార్లు ఫిర్యాదు చేశా



తమ్మరబండపాలెం పరిధిలో సర్వే నంబర్ 39లో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. భూస్వాములు ఆక్రమించారు. దీనిపై తహసీల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు పదిసార్లు ఫిర్యాదు చేశా. సర్వే చేయమని కలెక్టర్ ఆదేశించినా స్థానిక అధికారులు మమా అనిపిస్తున్నారు. దీనిపై పూర్తిస్థాయిలో సర్వే చేసి అర్హులైన పేదలకు అక్కడ పట్టాలు ఇవ్వాలి.

– కనగాల జనార్దన్‌రావు, తమ్మర

కోర్టు తీర్పు రావాల్సి ఉంది

కొమరబండ వై జంక్షన్ వద్ద ఉన్న భూమి ప్రభుత్వానిదే. దీనిపై కొందరు కోర్టుకు వెళ్లారు. మేము కౌంటర్ దాఖలు చేశాం. తీర్పు రావాల్సి ఉంది. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము. సర్వే నంబర్ 39, సర్వే నంబర్ 635పై కూడ విచారణ చేస్తాం.

– సూర్యానారాయణ, కోదాడ ఆర్డీఓ

ఆత్మీయ భరోసా అమలుకు వేగంగా అడుగులు

- సంక్రాంతి తర్వాత లబ్ధిదారుల గుర్తింపు
- 26వ తేదీ నుంచి డబ్బులు జమ చేయనున్న ప్రభుత్వం



ఉపాధి పనుల్లో నిమగ్నమైన కూలీలు

రామన్నపేట: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏటా రూ.12వేల ఆర్థికసాయం అందించాలని నిర్ణయించింది. ఈ నెల 4వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ పథకం అమలు చేయాలనే కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో సుమారు పన్నెండు లక్షల కుటుంబాలకు రెండు విడతల్లో నగదు బదిలీ చేయడం జరుగుతుంది. ఈ నెల 10న పథకం అమలు, లబ్ధిదారుల అర్హత, ఎంపికకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ప్రకటించింది. పథకం అమలు కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, వ్యవసాయ, మండల పరిషత్ అధికారులు సన్నాహాలు మొదలుపెట్టారు.

లబ్ధిదారుల ఎంపిక ఇలా

యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,38,856 కుటుంబాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగి ఉన్నారు. వలిగొండ మండలంలో అత్యధికంగా 12,688 కుటుంబాలు, మోత్కూరు మండలంలో అత్యల్పంగా 3302 కుటుంబాలు జాబ్ కార్డులు కలిగి ఉన్నారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 54,365 కుటుంబాలు 20రోజుల పనిదినాలు పూర్తి చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ నెల 15వ తేదీలోగా గ్రామాల వారీగా జాబితాను సిద్ధం చేస్తారు. 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సిద్ధం చేసిన జాబితాలోని వ్యవసాయ కూలీలకు గ్రామంలో లేదా ఇతర చోట్ల ఎక్కడైనా భూమి ఉన్నదా అనే విషయంపై ఆరా తీస్తారు. 21 నుంచి 25వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను గుర్తిస్తారు. జనవరి 25వ తేదీన సాయంత్రం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదం పొందడం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా జనవరి 26 నుంచి పథకం అమలులోకి వస్తుంది. ప్రభుత్వం మొదటి విడతలో రూ.6వేలు, రెండో విడతలో మరో రూ. 6వేలను కుటుంబ యజమానికి ఖాతాలో నేరుగా జమ చేస్తుంది. జిల్లాలో కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.

పేదల అందరికీ వర్తింపజేయాలి



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మంచి పథకం. పేద కుటుంబాలకు నిజంగా భరోసా ఇస్తుంది. భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ పథకం వర్తింపజేయాలి. ఉపాధిహామీ జాబ్‌కార్డు, ఇరవై పనిదినాల నిబంధన సరికాదు. కొంతమంది పూర్తిగా వ్యవసాయ పనులకే వెళ్లేవారు ఉంటారు. కొన్ని కుటుంబాలు పొట్టకూటి కోసం వలస వెళ్తారు. ప్రభుత్వ నిబంధనతో అలాంటి పేదలు నష్టపోతారు.

– జిల్లెల పెంటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు

యాదాద్రి భువనగిరి జిల్లాలో జాబ్ కార్డులు కలిగిన వారి వివరాలు

మండలం	జాబ్‌కార్డులు కలిగిన కుటుంబాలు	ఇరవై పనిదినాలు పూర్తయినవారు
అడ్డగూడూరు	5363	2508
ఆలేరు	6598	1972
ఆత్మకూరు(ఎం)	6753	3071
భువనగిరి	9550	4535
బీబీనగర్	7885	2841
బొమ్మలరామారం	8479	2879
చౌటుప్పల్	10081	3794
గుండాల	7306	3986
తుర్కపల్లి	8111	3457
మోటకొండూరు	6374	2093
మోత్కూరు	3302	1750
నారాయణపురం	11118	5051
పోచంపల్లి	7533	2440
రాజపేట	9851	3344
రామన్నపేట	10,236	3782
వలిగొండ	12,688	4065
యాదగిరిగుట	7628	2797
మొత్తం	1,38,856	54,365

సైబర్ మోసాలపై వినూత్న ప్రచారం





- సోషల్ మీడియా వేదికగా అవగాహన కల్పిస్తున్న పోలీసులు

భువనగిరిటౌన్: సైబర్ నేరగాళ్లకు చెక్ పెట్టేందుకు పోలీస్ శాఖ నడుం బిగించింది. సైబర్ నేరాలపై సోషల్ మీడియా వేదికగా పోలీస్ శాఖ వినూత్నంగా ప్రచారం చేస్తోంది. డిజిటల్ అరెస్ట్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో బాధితుల కష్టార్జితాన్ని కేటుగాళ్లు కొల్లగొట్టేస్తున్నారు. ఇటీవల ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) కాల్స్ ద్వారా కూడా డబ్బులు దోచేస్తున్నారు. దీనిపై ప్రజలకు అవగాహన లేకపోవటంతో కేటుగాళ్ల పని సులువు అవుతోందని పోలీసులు భావిస్తున్నారు. బ్యాంకు ఖాతాలకు సంబంధించి వచ్చే ఐవీఆర్ కాల్స్‌కు స్పందించకపోవటం ఉత్తమని పోలీసులు పేర్కొంటున్నారు. అనుమానం వస్తే తక్షణమే సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌కు లేదా ఆ బ్యాంకు హెల్ప్ లైన్‌నంబర్ ఫోన్ చేసి అనుమానాలు నివృత్తి చేసుకోవటం ఉత్తమమని చెబుతున్నారు. ఏదైనా మోసపు లావాదేవీలు జరిగితే వెంటనే సంబంధిత యాప్‌లోని హెల్ప్ అండ్ సపోర్ట్ ఆప్షన్‌పై క్లిక్ చేసి ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఫోన్లలో గుర్తుతెలియని నంబర్లను బ్లాక్ చేస్తే ఈ తరహా మోసాల బారిన పడకుండా తప్పించుకోవచ్చని పేర్కొంటున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

పెద్దవూర: అక్రమంగా నిల్వ ఉంచి తరలించటానికి సిద్ధంగా ఉన్న 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు పెద్దవూర ఎస్‌ఐ పి. వీరబాబు సోమవారం తెలిపారు. పెద్దవూర మండలం ఊట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గేమ్యానాయక్‌తండాకు చెందిన సపావత్ రవి పీడీఎస్ బియ్యాన్ని ప్రజల నుంచి కొనుగోలు చేసి అక్రమంగా నిల్వ చేసి రాత్రికి తరలించటానికి సిద్ధం అవుతున్నట్లు తమకు పక్కా సమాచారం అందినట్లు తెలిపారు. దీంతో ఊట్లపల్లి గ్రామానికి వెళ్లి తనిఖీలు చేయగా పాడుబడిన ఇంట్లో 18 క్వింటాళ్లు, కొట్టి అంజయ్య ఇంట్లో 4 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచాడు. వీటిని గ్రామంలోని పలువురు నుంచి కొనుగోలు చేసినట్లు, ఒక దగ్గర నిల్వ ఉంచి రాత్రి సమయాలలో తరలిస్తున్నట్లు పేర్కొన్నాడు. 22 క్వింటాళ్ల బియ్యాన్ని స్టేషన్‌కు తరలించి సీజ్ చేసి, నిందితుడు రవిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎవరైనా విక్రయించినా, కొనుగోలు చేసినా చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జింక్ లోపం నివారిస్తేనే అధిక దిగుబడులు

గుర్రంపోడు: పంటల పోషకాల యాజమాన్యంలో సేంద్రియ ఎరువుల వినియోగం తగ్గిపోతుండటంతో దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రసాయన ఎరువుల్లో ముఖ్య పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ ఉండటం, సూక్ష్మపోషకాలు లేకపోవడం వల్ల దీర్ఘకాలికంగా రసాయన ఎరువుల మీద ఆధారపడి సాగు చేసే నేలల్లో సూక్ష్మపోషకాల లోపాలు ఏర్పడతాయి. తక్కువ పరిమాణంలోనే అవసరమయ్యే జింక్, బోరాన్, మెగ్నీషియం తదితర పోషకాలు పైరు ఎదుగుదలకు, మంచి దిగుబడులకు దోహదపడతాయి. యాసంగి వరి మాగాణుల్లో ఎక్కువగా ఏర్పడే ముఖ్యమైన జింక్ లోప నివారణకు వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి సలహాలు ఆయన మాటల్లోనే..

వరిలో జింక్ లోపానికి కారణాలు

వరిలో జింకు లోపం అధికంగా రావడానికి ముఖ్య కారణం సేంద్రియ ఎరువుల వినియోగం తక్కువగా ఉండటం, వరి సాగుకు ముందు పెసర, అలసంద, జీలుగ లాంటి పచ్చిరొట్ట పైర్లను సాగు చేసి నేలలో కలియ దున్నుతున్నారు. ఇది మినహా సేంద్రియ ఎరువుల వినియోగం వరిలో అత్యధిక విస్తీర్ణంలో లేనట్లే. వరిలో జింక్ లోపం ఏర్పడటానికి మరో ముఖ్య కారణం వరిసాగు చేసే నేలల్లో చౌడు ఉండటం. చౌడు వల్ల నేలల్లో ఉన్న జింకు మొక్కలకు సులభంగా అందుబాటులోకి రాక పైరులో జింకు లోపం ఏర్పడుతుంది. ఈ కారణాలే కాక రసాయనిక ఎరువులు సమతుల్యంగా వాడనప్పుడు, మురుగు నీరు సరిగా బయటకు వెళ్లని నేలల్లో సాగు చేసినప్పుడు వాతావరణంలో ఉష్ణోగ్రత తగ్గినప్పుడు కూడ వరిలో జింకు లోపం కనిపిస్తుంది.



దిగుబడులపై ప్రభావం

జింకు లోపం ఉంటే ఏ పంటలోనైనా రసాయన ఎరువులు తీసుకునే శక్తి తగ్గిపోయి వేసిన ఎరువులు వధా అవుతాయి. వరిలో వచ్చే జింకు లోపం పంట పెరుగుదల, దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జింకు లోపం ఉన్నప్పుడు నాటిన పైరు అనారోగ్యంగా కనిపిస్తుంది. పిలకలు తక్కువగా ఆలస్యంగా వస్తాయి. అంతేగాక వచ్చిన పిలకలు సరిగా పెరగక పైరు కశించినట్లు , గిడసబారి కనిపిస్తుంది. లేత ఆకులు ఈనెల మధ్య భాగం పసుపు రంగులోకి మారిపోయి, పైరు కళ తప్పి కనిపిస్తుంది. జింకు లోపం తీవ్రత అధికంగా ఉన్న చోట్ల అడుగు ఆకులు ఎండిపోతాయి. ఈ విధంగా పైరు పెరుగుదలకు ఇబ్బంది కలిగి దిగుబడులు తగ్గుతాయి. జింకు ధాతు లోపం ప్రతి ఏటా పెరుగుతూ వస్తుంది. కాల క్రమేణా పంటల పోషకాల యాజమాన్యంలో వచ్చిన మార్పులు దీనికి కారణం . వరి సాగులో దిగుబడులు తగ్గకుండా ఉండటానికి సరైన జింకు పోషక యాజమాన్యాన్ని ఆచరించాలి.

వరి నాటిన తర్వాత..

దమ్ములో జింకు సల్ఫేట్ వేయని పొలాల్లో పైరుపై జింకు సల్ఫేట్ పిచికారీ చేసి కూడ జింకు లోపాన్ని నివారించుకోవచ్చు. వరి నాటిన 20 రోజులకు ఒకసారి, మళ్లీ వారం వ్యవధిలో మరోసారి ఎకరానికి 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీ చేయాలి. పదిహేను రోజుల వ్యవధిలో మరోధపా ఇదే మోతాదును పిచికారీ చేసుకోవాలి. జింకు సల్ఫేట్‌ను వరి పొలంలో పిచికారీ చేసేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ పురుగు మందులు లేదా తెగుళ్ల మందులతో కలిపి పిచికారీ చేయకూడదు. చౌడు నేలల్లో జింకు సల్ఫేట్‌ను దమ్ములో వేయడం కంటె రెండు ధపాలుగా పిచికారీ చేసుకోవడం లాభదాయకం.

నివారణ చర్యలు

జింకులోప నివారణకు అన్నింటికంటే మొదట చేయాల్సింది పంటకు అవసరమైన పోషకాల్లో కనీసం 30 శాతం సేంద్రియ ఎరువుల ద్వారా అందించాలి. పశువుల ఎరువును తప్పనిసరిగా తోలించడం, ఇతర జీవన ఎరువులను వాడటం చేయాలి. సేంద్రియ ఎరువులు వినియోగించడానికి వీలు కానప్పుడు వరి నాటడానికి ముందు ఎకరాకు 20 కిలోల వంతున జింకు సల్ఫేట్ దమ్ములో వేసి పైరులో జింకు లోపం ఏర్పడకుండా నివారించుకోవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ జింకు సల్ఫేట్ దమ్ములో వేసినప్పుడు భాస్వరపు ఎరువులలో కలిపి వేయరాదు. జింకు సల్ఫేట్ వేయడానికి ముందు, తర్వాత రసాయన ఎరువులు వేయడానికి నాలుగు రోజుల విరామం ఉండాలి. జింకు సల్ఫేట్‌ను ఖరీఫ్, రబీ పంటలకు కలిపి ఒకసారి వేస్తే సరిపోతుంది.

ఆక్రమణలో పోస్టాఫీస్ స్థలం

- అద్దె భవనంలో కొనసాగుతున్న తపాలా కార్యాలయం
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ప్రజలు
- నూతన భవనం నిర్మించాలని కోరుతున్న కోదాడ పట్టణవాసులు



పార్కింగ్ స్థలంగా మార్చుకున్న పోస్టాఫీస్ స్థలం

కోదాడ: కోదాడ పట్టణం నడిబొడ్డున ఎంతో విలువైన పోస్టాఫీస్ స్థలం ఆక్రమణకు గురవుతోంది. అదే సమయంలో ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న పోస్టాఫీస్‌తో ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. పోస్టాఫీస్‌కు కొత్త భవనం నిర్మించాలని అనేక సంవత్సరాలుగా చేస్తున్న విజ్ఞప్తులు బుట్టదాఖలవుతున్నాయి. ఇప్పటికే పోస్టాఫీస్ ముందు ఉన్న స్థలం డబ్బా కొట్లతో మూసివేయగా వెనుక వైపు ఉన్న స్థలాన్ని సమీపంలోని వ్యాపార సంస్థల నిర్వాహకులు పార్కింగ్ స్థలంగా మార్చుకున్నారు. మరోవైపు వ్యాపార భవనాన్ని నిర్మించిన కొందరు తమ స్థలం ఉందని అందులోనే మెట్ల నిర్మాణం చేపట్టారు. కొద్దిరోజులు పోతే అక్కడ పోస్టాఫీస్ స్థలం ఉన్నదనే విషయం కూడా మర్చిపోయే ప్రమాదముందని పలువురు అంటున్నారు.

30 సంవత్సరాలుగా అద్దె భవనంలోనే...

కోదాడ పట్టణంలో పోస్టాఫీస్‌కు శాశ్వత భవనం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో పట్టణంలోని మసీద్ సమీపంలో జాతీయ రహదారిపై పోస్టాఫీస్ ఉండేది. ఇది శిథిలావస్థకు చేరుకోవడంతో దాన్ని కూల్చివేసి కొత్త భవనం నిర్మిస్తామని పోస్టాఫీస్‌ను అద్దె భవనంలోకి మార్చారు. ఇది జరిగి 30 సంవత్సరాలు కావొస్తుంది. అప్పటి నుంచి భవన నిర్మాణం అంగుళం కూడా కదలలేదు. మొదట నయానగర్‌లో ఏర్పాటు చేసిన పోస్టాఫీస్‌ను అక్కడి నుంచి మార్చి మున్సిపాలిటీ కార్యాలయం వెనుకకు మార్చారు. అక్కడి నుంచి ప్రస్తుతం భవానీనగర్‌కు మార్చారు. నివాస గృహాల మధ్య పోస్టాఫీస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పార్కింగ్ లేక కార్యాలయానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్తవారికి ఈ కార్యాలయం అడ్రస్ కనుక్కోవడం పెద్ద టాస్కే. పోస్టాఫీస్‌కు పాత స్థలంలో కొత్త భవన నిర్మాణం చేస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లినా..

పోస్టాఫీస్‌కు సొంత భవనం నిర్మాణం చేయాలని కోదాడకు చెందిన ఎస్‌ఆర్‌ఐ జలగం సుధీర్ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ఆయనకు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఇది జరిగి రెండు సంవత్సరాలు అవుతున్నా భవన నిర్మాణ విషయంలో ఎలాంటి పురోగతి లేదు.